తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ











సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 6, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-




# ప్రకటనలే ఒప్పందాలేవీ?

- ట్రంప్ సుంకాల డాంబికం
- బెదరని అంతర్జాతీయ సమాజం
- భారత్‌తో ఒప్పందానికి తహతహ

అక్షర విజేత, హైదరాబాద్:

'లేస్తే మనిషిని కాదు' అన్నాట్ట వెనుకటికొకడు ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. రెండోసారి అమెరికా అధ్యక్షపీఠంపై కూర్చోగానే సుంకాల పేరుతో ట్రేడ్‌వార్ ప్రకటించారు. ప్రపంచానికి తానే పెద్దన్నను అనే రీతిలో అంతర్జాతీయ సమాజాన్ని సుంకాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశారు. తమ దేశంతో ఒప్పందాల కోసం ప్రపంచదేశాలు క్యూ కడుతున్నందున 90 రోజులు విరామం ప్రకటిస్తున్నానని చెప్పారు. ఆయన ప్రకటించిన గడువు ఈనెల 9తో ముగుస్తుంది. ఇప్పటి వరకు బ్రిటన్ తప్ప,



## ప్రపంచదేశాలకు కొత్త సుంకాల పైట్రంప్ లేఖలు

- గడువుకన్నా ముందే నిర్ణయాల వెల్లడి
- కొనసాగుతున్న చర్చలు

# మహిళా సాధికారతలో.. తెలంగాణ రోల్ మోడల్

- వడ్డీలేని రుణాలతో మరింత బలోపేతం
- ఈనెల పది నుంచి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు
- ఉత్సవంలా వడ్డీ లేని రుణాల ప్రోగ్రామ్
- కోటిమందిని కోటీశ్వరులుగా చేస్తాం..
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో డిప్యూటీ సీఎం భట్టి



అక్షర విజేత, హైదరాబాద్:

మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ నుంచి రావాల్సిన అద్దె చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ.. ముందుకు పోతుందన్నారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు భరోసా

- రేషన్ భద్రత! కొత్త కార్డులకు మోక్షం
- కార్డుల్లో కుటుంబ సభ్యుల చేరికలు
- కొత్తగా 4.76 లక్షల దరఖాస్తులకు ఆమోదం
- రాష్ట్ర వ్యాప్తంగా 11.30 లక్షల మందికి ప్రయోజనం
- 14న తుంగతుర్తిలో భారీ బహిరంగ సభ
- ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా కార్డుల పంపిణీ
- రేషన్ కార్డు పత్రాలను అందజేయనున్న సీఎం
- నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలతో కార్యక్రమం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అక్షర విజేత, హైదరాబాద్:



పేదలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తోంది. తాజాగా 4.76 లక్షల దరఖాస్తులకు ఆమోదం తెలిపింది. ఈనెల 14న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభిస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 11.30 లక్షల మంది పేదలకు ప్రయోజనం కలగనుంది. రేషన్‌కార్డుల మంజూరుతో నిరుపేదలకు భారీగా లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సర్కారు సిద్ధమవుతోంది. ఈనెల 14వ తేదీన జరగనున్న సభలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీని సీఎం ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు రేషన్‌కార్డు పత్రాలను అందిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# మధ్యతరగతికి ఏఐ ముప్పు

- జీవనోపాధిపై తీవ్ర ప్రభావం
- ఇప్పటికే పలు ఉద్యోగాలు ఊస్ట్
- హెచ్చరిస్తున్న నిపుణులు



అక్షర విజేత,న్యూఢిల్లీ :

సాంకేతిక ప్రపంచంలో రోజురోజుకూ అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వీటిలో కృత్రిమ మేధ (ఏఐ) కీలకంగా మారింది. దీని రాక మధ్యతరగతి ప్రజలకు ముప్పుగా మారే అవకాశం ఉన్నదని సాంకేతిక నిపుణులు, విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఏఐ వల్ల మధ్యతరగతి ప్రజలు ఆధారపడిన జీవనోపాధిపై దెబ్బ పడుతుందని చెప్తున్నారు. పలు కంపెనీలలో మానవులు చేసే పలు ఉద్యోగాలను యాజమాన్యాలు ఏఐతో భర్తీ చేస్తుండటం శాపంగా పరిణమించింది. దీనిపై భారతదేశ పరిస్థితులకు సంబంధించి మెకిన్సే నివేదిక ఆందోళనను వ్యక్తం చేసింది.ఏఐ ప్రమేయంతో దేశ సామాజిక ఆర్థిక నిర్మాణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. సామూహిక నిరుద్యోగం ఎదురయ్యే ప్రమాదముంది. అసమానతలు

# హిమాచల్‌లో జలవిలయం

- 63 మంది మృతి..
- రూ.400 కోట్ల మేర ఆస్తి నష్టం





## చిన్నారులపై లైంగికదాడులు.. సీఎం సీరియస్ వార్నింగ్

# మధ్యతరగతికి ఏఐ ముప్పు

పెరుగుతాయి. మానవ గౌరవం దెబ్బతినే పరిస్థితులు ఎదురవుతాయని విశ్లేషకులు వివరిస్తున్నారు. కొన్ని గణాంకాల ప్రకారం భారత్‌లో దాదాపు 38 కోట్ల మంది ఉద్యోగులు ఉన్నారు. అయితే, వీరిలో ఏఐ ప్రభావంతో స్వల్పంగా నికర ఉద్యోగ నష్టం కూడా విపత్తును కలిగిస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, ప్రతీ ఏటా 1.2 కోట్ల మంది యువత ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నారన్నది ఒక అంచనా. విపరీతమైన పోటీని తట్టుకొని ఉద్యోగ ప్రపంచంలో కొత్తగా అడుగుపెడుతున్నవారికి.. ఏఐ రూపంలో భయం పట్టుకుంటు న్నదని విశ్లేషకులు చెబుతున్నారు.మెకిన్సే అంచనాల ప్రకారం 23 శాతం రోల్స్ రూపాంతరం చెందాయి. 83 మిలియన్ల పొజిషన్లు తొలగించబడ్డాయి. పలు సంస్థలు నిర్ణయాత్మక పనులను ఆటోమేట్ చేయటంతో లక్షలాది మంది భారతీయులు ఉద్యోగ, ఉపాధికి దూరమ య్యారు. డిజిటల్ పరికరాలు, వేదికలను ఉపయోగించి చేసే పనులను డిజిటల్ లేబర్ అంటారు. అయితే, ఈ డిజిటల్ లేబర్‌పై ఏఐ ప్రభావంతో ఆకస్మిక నిరు ద్యోగం ఏర్పడు తుంది. దీంతో పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఈ పరి స్థితి క్రమంగా వ్యక్తుల సామాజిక గౌరవం, భద్రతపై ప్రభావాన్ని చూపుతుం దని విశ్లేషకులు చెప్తున్నారు. ముఖ్యంగా, సేవారంగంపై ఆధారపడి ఉద్యోగాలు చేస్తున్న మధ్యతరగతి ప్రజలకు ఏఐ ఒక శాపంగా మారనుందని హెచ్చరిస్తున్నారు. ప్రతీరంగంలోనూ ఏఐ విని యోగం అనేది ఒక వ్యసనంగా మారింది. ప్రతీ చిన్న పనులకూ దీనిని వాడటం వైపే సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఇంటర్వ్యూలను షెడ్యూల్ చేయటం, పనితీరు అంచనాలను రూపొందించటం వంటివి కూడా దీనితోనే జరుగుతుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నది. ఏఐ విపరీత వినియోగం పై ప్రభుత్వాలు దృష్టిని సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందులో భాగంగా ఉద్యోగ, ఉపాధిపై ప్రతికూల ప్రభావం పడకుండా దానిని నియంత్రిం చేందుకు సంబంధిత ఫ్రేమ్‌వర్క్‌ను వేగవంతం చేయాలని అంటున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు భరోసా

**కొత్త సభ్యుల చేరికలు..**

నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల కొత్త రేషన్ కార్డులను అందిస్తామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కొత్త రేషన్‌కార్డుల మంజూరుతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులనూ చేర్చారు. అటు కొత్త కార్డులు, ఇటు పాత కార్డుల్లో చేరికలతో పేద కుటుంబాల సభ్యులు పెద్ద సంఖ్యలో రేషన్ పథకంలో లబ్ధిదారులయ్యారు.

**డైనమిక్ కీ రిజిస్టర్‌లోకి ..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుంగతుర్తి సభ కంటే ముందే డైనమిక్ కీ రిజిస్టర్–డీకెఆర్?లో కొత్త లబ్ధిదారుల పేర్లు నమోదు చేయనున్నారు. డీకేఆర్?లో నమోదు అయినవారికే రేషన్ లబ్ధి చేకూరుతుంది. ప్రభుత్వ క్యూఆర్? కోడ్?తో స్మార్ట్? రేషన్? కార్డుల్ని జారీ చేయాలని నిర్ణయించగా.. టెండర్ల ప్రక్రియలో ఓ సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ప్రస్తుతానికి పేపర్? రూపంలోనే ఈ రేషన్? కార్డు ఇవ్వనున్నారు. ఈ నిర్ణయంతో ఆరు నెలల్లో 41 లక్షల మందికి రేషన్ ప్రయోజనం కలిగింది. రాష్ట్ర ప్రభుత్వం 2025 నుంచి కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేస్తోంది. మే 23వ తేదీ వరకు మంజూరు చేసినవి తాజాగా ఆమోదం తెలిపినవి కలిపి ఆరు నెలల్లో మొత్తం 41,11,357 లక్షల మందికి ప్రయోజనం కలగనుంది.

# హిమాచల్‌లో జలవిలయం

**అక్షర విజేత,సిమ్లా:**

హిమాచల్‌ప్రదేశ్‌ను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేశాయి. ఇటీవల ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలకు హిమాచల్‌ప్రదేశ్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. దీంతో హిమాచల్‌ప్రదేశ్‌కు భారీ ఆస్తి, ప్రాణ నష్టం ఏర్పడింది. బియాస్ సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిం చడంతో పలు ప్రాంతాల్లో భారీ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియ లు విరిగిపడ్డాయి. వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నట్టు హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. వరదలు కారణంగా ఇప్పటివరకు 63 మంది మరణించినట్టు సర్కార్ అధికారికంగా ప్రకటించింది. వరదల ధాటికి వంద మందికి పైగా గాయపడ్డారని, పదుల సంఖ్యలో పౌరులు వరదల్లో గల్లంతైనట్టు పేర్కొంది. వారికోసం సహాయక బృందాలు కొనసాగుతోన్నట్టు తెలిపింది. వరదల వల్ల దాదాపు రూ.400 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిలినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నష్టం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.పునరుద్ధరణ చర్యలపై ప్రాథమికంగా దృష్టి పెట్టినట్టు అధికారులు చెప్పారు. జులై 7 వరకు హిమాచల్‌లోని అన్ని జిల్లాల్లో భారీ వర్ష సూచన హెచ్చరికలు చేసినట్టు తెలిపారు. నదీ తీర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రకృతి విలయతాండవం**

బిలాస్‌పుర్, హమీర్‌పుర్, కిన్నౌర్, కుల్లు, సిర్మౌర్, సిమ్లా, సోలాన్, మండీ జిల్లాలో ప్రకృతి విలయతాండవం సృష్టించింది. హిమాచల్‌ప్రదేశ్ వ్యాప్తంగా వందల సంఖ్యలో ఇండ్లు కూలిపోగా, 14 వంతెనలు ధ్వంసమయ్యాయి. అనేక జిల్లాల్లో జనజీవనం స్తంభించిపోయింది. 300కి పైగా పశుసంపద మృత్యువాత పడింది. రాష్ట్రవ్యాప్తంగా 250 రోడ్లు నాశనం అవ్వగా, 500 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. దీంతో వేలాది మంది ప్రజలు చీకట్లో గడుపుతున్నారు. ఎడతెగని వర్షాలతో ప్రధానంగా మండీ జిల్లా చిగురుటాకులా వణికిపోయింది. ఒక్క మండీ జిల్లాలోనే దాదాపు 17మంది మరణించినట్టు అధికారులు తెలిపారు. ఈ ఒక్క జిల్లాలోనే 40కిపైగా మంది గల్లంతైనట్టు తెలుస్తోంది.

# చిన్నారులపై లైంగికదాడులు.. సీఎం సీరియస్ వార్నింగ్

చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన డిఆర్డిఓ రఘువరన్

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**



మల్యాల మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శ్రీ ధరణి ఎఫ్ పి ఓ ద్వారా నిర్వహించుచున్న ఎరువుల దుకాణాన్ని శనివారం డిఆర్డిఓ రఘువరుణ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టాక్ వివరాలు,కొనుగోలు వివరాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు పడకుండా కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచాలని ఎఫ్ పి ఓ సీఈఓ శ్రీధర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ఏపియం రాజయ్య,ఫార్మ్ ఏపియం హుస్సేన్,ఏపీఓ శ్రీనివాస్,ఎఫ్ పి ఓ ప్రెసిడెంట్ మానశ,కార్యదర్శి భాగ్య,సీఈవో శ్రీధర్,సీసీ లు కృష్ణ మోహన్,మల్లేశం,గంగరాజం,ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతలో.. తెలంగాణ రోల్ మోడల్

**అప్పటి సర్కారు పట్టించుకోలేదు..**

రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ నేతలు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలను గాలికి వదిలేసారని ఉప ముఖ్యమంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహించి వారితో ప్రత్యేకంగా వ్యాపారాలు చేయిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున లక్షలాదిమందితో సభ నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మరోసారి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.

**ఉత్సవంలా కార్యక్రమం..**

వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏయే వ్యాపారాలు చేయాలనే అంశంపై ఈనెల ఏడు నుంచి తొమ్మిదో తేదీ వరకు జిల్లా, మండల, గ్రామ శాఖ



స్థాయిలో మహిళా సంఘాలు సమావేశమై చర్చించుకోవాలని.. వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి మహిళా సంఘాలకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం, మొదటి దశలో కోటి రూపాయల అద్దెను ఈరోజు మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా అందజేయడం ఒక గొప్ప శుభ పరిణామమని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ నుంచి పెద్ద ఎత్తున రాబడులు మహిళా సంఘాలకు అందుతాయని, త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు.

**పారిశ్రామికవేత్తలుగా మహిళలు..**

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో విద్యుత్ శాఖ మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి దగ్గర క్యాంటీన్లు, పాఠశాలల మరమ్మత్తులు, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తీసుకున్న వడ్డీ లేని రుణాలు ఎక్కడ పెట్టుబడి పెట్టాలి, ఎలాంటి వ్యాపారాలు చేయించాలి, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను తిరిగి ప్రభుత్వమే కొనుగోలు చేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

కోటిమందిని కోటీశ్వరులుగా చేస్తాం..

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం, ప్రతి ఏటా 20వేల కోట్లకు తగ్గకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 10 నుంచి 16వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజలందరి సమక్షంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ (%ఎష్ట్రవనబవం ఎఆర్‌తీఅఎబ్అశీఅ%) కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కేవలం వడ్డీ లేని రుణాలే కాదు బ్యాంకు లింకేజ్, లోన్ బీమా, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మనందరిదీ సమాజంలో కుటుంబ వ్యవస్థ ప్రధానమైనది ఆ వ్యవస్థను నడిపేది మహిళ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం, ప్రజలు తలెత్తుకుని జీవించే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడుతుందని తెలిపారు.

# ప్రకటనలే ఒప్పందాలేవీ?

ఏ ఒక్కదేశం కూడా అమెరికాతో ఒప్పందాలు చేసుకోలేదు. ట్రంప్ బెదిరింపుల్ని అంతర్జాతీయ సమాజం తేలిగ్గా తీసుకున్నట్టు తెలుస్తుంది.

అమెరికాతో ఒప్పందాలకు పెద్దగా ఆసక్తి చూపలేదు. తాను విధించిన గడువు ముగిశాక ట్రంప్ ఏం చేస్తారనే దానిపై ఇప్పుడు ఆసక్తి నెలకొంది. ఫక్తు వ్యాపారవేత్త అయిన ట్రంప్ సుంకాల విధింపునకు మళ్లీ మరికొన్ని నెలలు విరామం ప్రకటిస్తారనే చర్చా జరుగుతున్నది.

చైనాతో జెనీవా, లండన్‌లో రెండు దఫాలుగా చర్చలు జరిపిన ట్రంప్, ఏకపక్షంగా చైనాతో ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. అయితే దీనిపై చైనా మాత్రం స్పందించలేదు. చైనా రేర్‌ఎర్త్ ఎగుమతులు యదావిధిగా చేసేందుకు అంగీకరించిందనీ, అలాగే 55 శాతం సుంకాల విధింపునకు ఆమోదం తెలిపిందంటూ ట్రంప్ ప్రకటించారు. అలాగే అమెరికాలో చైనా విధ్యార్థులపై తాము ఆంక్షలు తొలగిస్తామనీ, తమ వస్తువులపై చైనాలో 10 శాతం సుంకాలు ఉంటాయని చెప్పారు. ఒప్పందం కుదిరితే అది ఉమ్మడిగా ఉండాలే తప్ప, ఏకపక్షంగా ఎలా ఉంటుందనే ప్రశ్నకు ట్రంప్ సమాధానం చెప్పలేదు. టెక్నాలజీ విషయంలో అమెరికా విధించిన ఆంక్షలు తొలగించకుండా, రేర్‌ఎర్త్ ఎగుమతులపై చైనా ఆంక్షలు తొలగించబోదని అంతరా జతీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అలాగే యూరప్ దేశాలు అమెరికాకు అనుకూలంగా మొగ్గుచూపినా, ఇప్పటి వరకు తుది ఒప్పందాలు జరగలేదు. కెనడాతో చర్చలు స్తంభించడంతో 'ఇక వాళ్లతో చర్చల్లేవ్' అంటూ ట్రంప్ ఏకపక్ష ప్రకటన చేశారు. భారతదేశంతో పెద్ద ఒప్పందానికి దగ్గర్లో ఉన్నామని ట్రంప్ ప్రకటించారు. జులై 9 లోపే ఒప్పందానికి రావాలని కోరారు. దీనికోసం ఈ వారంలో విదేశాంగ మంత్రి జై శంకర్ అమెరికా వెళు న్నారు. సాధారణ స్థాయిలో జరిగిన చర్చల్లో భారత వ్యవసాయ మార్కెట్‌ను అమెరికాకు 'ఓపెన్' చేయాలనే అంశంపై ప్రతిష్టంభన ఏర్పడింది. తమదేశ వ్యవసాయోత్పత్తులపై సుంకాలు ఎత్తివేయటం లేదా బాగా తగ్గించటం చేయాలని అమెరికా పట్టుబడుతోంది. ఇదే విషయాన్ని ట్రంప్ మీడియా ఎదుట ప్రస్తావించారు.అయితే గతంలోనూ ట్రంప్ భారతదేశం జీరో టారిఫ్‌లకు ఒప్పుకుందం టూ ప్రకటన చేశారు. దీన్ని విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ సూటిగా ఖండించలేదు. 'చర్చలు ఇంకా పూర్తి కాలేదు' అని ముక్తసరి సమాధానం చెప్పారు. దీనితో భారతదేశం, అమెరికా వత్తిడికి తలొగ్గుతున్నట్టు కనిపిస్తున్నదనే చర్చ ప్రారంభమైంది. అదే జరిగితే భారత్‌లో అత్యధిక జనాభా ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగం దెబ్బతింటుంది.

**ట్రంప్ తుంపర్లు**

సుంకాలంటూ బెదిరించినా అంతర్జాతీయ సమాజం పెద్దగా స్పందించకపోవడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త పల్లవి అందుకున్నారు. అన్ని దేశాలతో చర్చలకు సమయం లేదనీ, ఆ అవసరం కూడా తమకు లేదని చెప్పుకొచ్చారు. కేవలం కొన్ని పెద్ద దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటామనీ, మిగిలిన వాటిపై సుంకాల విషయంలో తామే తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. 'అంతా మా ఇష్టం. మేం ఏది చేయదల్చుకుంటే అది చేయగలం' అనే సామ్రాజ్యవాదధోరణిని ప్రదర్శించారు. అదే సమయంలో ప్రపంచదేశాలు అమెరికాను సునిశితంగా గమనిస్తున్నాయి.

## ప్రపంచదేశాలకు కొత్త సుంకాల పైట్రంప్ లేఖలు

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల వివరాలతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆయా దేశాలకు లేఖలు రాస్తున్నారు. అమెరికాతో ఒప్పందాలకు జులై 9వరకు గడువు ఉన్నా, అంతకంటే ముందే కొత్త టారిఫ్ రేట్లను పేర్కొంటూ లేఖలు రాస్తున్నారు.శుక్రవారం నుంచి తమ వాణిజ్య భాగస్వాములకు ఈ లేఖలను పంపుతామని ఆయన ప్రకటించారు."అమెరికాతో వాణిజ్యం చేయాలంటే సుంకాలు ఎంత చెల్లించాలన్న దానిపై ఆయా దేశాలకు లేఖలు పంపనున్నాం. శు క్రవారం నుంచి నుంచి రోజుకు 10 దేశాల చొప్పున వీటిని పంపిస్తాం" అని ఆయన విలేకరులకు చెప్పారు. టారిఫ్‌లపై ఉన్న డెడ్‌లైన్‌ను పొడిగించవచ్చు లేదా కుదించవచ్చు అని కూడా చెప్పుకొచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 2న ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్, చైనా సహా పలు దేశాలపై భారీగా సుంకాలు విధించారు. అనంతరం ఆయా దేశాలతో ఎగుమ తులు, దిగుమతుల టారిఫ్‌లపై నిర్ణయం తీసుకోవడం, వాణిజ్య ఒప్పందం చేసుకోవడం కోసం 90 రోజుల పాటు గడువు (జులై 9వ తేదీ వరకు) విధిస్తూ సుంకాల అమలును తాత్కాలికంగా నిలిపివేశారు.

**కొనసాగుతున్న చర్చలు**

డెడ్‌లైన్‌లోగా అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకోకపోతే.. ఆయా దేశాలపై తమ ఇష్టానుసారం సుంకాలను విధిస్తామని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు. ఈ క్రమంలోనే భారత్, చైనా, బ్రిటన్ వంటి దేశాలు అగ్రరాజ్యంతో వాణిజ్య చర్చలు జరిపాయి. ఇప్పటికే కొన్ని కొలిక్కిరాగా.. భారత్‌తో చర్చలు కొనసాగుతున్నాయి. రెండు రోజుల్లోగా ఇరుదేశాల మధ్య మినీ ట్రేడ్ డీల్ కుదిరే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. అటు చైనాతో ఒప్పందం కుదిరినట్టు ఇటీవల ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ..!

**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ.**

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో శనివారము రోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల పైగా స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి అనిఆయనఅన్నారు. బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరారు. పై చదువుల కోసం కౌన్సిలింగ్ హాజరైనందుకు సర్టిఫికెట్స్ ఇబ్బందులకు గురిచేసే కళాశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని.. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్ మహేష్ విజయ్ కళ్యాణి సుస్మిత అరుణ ప్రభులత తదితరులు పాల్గొన్నారు .




# ట్రిబుల్ ఐటిలో అధిక సీట్లు సాధించడం అభినందనీయం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ట్రిబుల్ ఐటి సీట్లు సాధించడంలో రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానం దక్కడం ఎంతో అభినందనీయమని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు భద్రినాథ్ పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా విద్యాశాఖాదికారి అశోక్ ను తపస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ట్రిబుల్ ఐటి సీట్లు సాధించడంలో రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఈసందర్భంగా డిఈఓ అశోక్ ను ఉత్తమ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు భద్రినాథ్, రామక్రుష్ణారెడ్డి, కీర్తి, సుదర్శన్, మధుసూదన్, రాజ్ కుమార్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌లతో మల్రెడ్డి డబుల్ గేమ్

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు - మాజీ ఎంపీ నాము

**అక్షర విజేత ఖమ్మం:**



తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం నాడు మీడియాకు ప్రకటన విడుదల చేసారు. ఇది తెలుగు సంప్రదాయాల్లో ముఖ్యమైన ఆధ్యాత్మిక పర్వదినమని, పవిత్రతకు ప్రతీకగా పరిగణించబడే ఈ రోజున ఉపవాస దీక్ష, ధ్యానాలు చేయడం ద్వారా మనస్సుకు ప్రశాంతతను కలుగుతుందన్నారు. ఈ రోజు "పేలాల పండుగ"గా కూడా ప్రసిద్ధి చెందిందని, మన ఆచారాలను పాటిస్తూ సత్యము, శాంతి, సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిలో ధర్మబద్ధమైన ఆలోచనలు, సత్సంకల్పాలు కలిగించాలని, ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజంలో సేవా భావనను పెంపొందించుకోవాలన్నారు. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి, సంస్కృతి, సంప్రదాయాల పట్ల యువతలో అవగాహన పెంపొందించాలన్నారు. భగవంతుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని, ఆనందం లభించాలని ఆకాంక్షించారు.

## జూలై 9 ఆటో డ్రైవర్ల బందు కరపత్రం ఆవిష్కరణ




**అక్షర విజేత ఖమ్మం:**

టి ఎన్ టి యు సి జిల్లా నాయకులు రవీందర్ అధ్యక్షతన ప్రెస్ మీట్ లో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న వాగ్దానం 12 వేల రూపాయలు ఇవ్వాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు ,రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు జూలై 09 జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలి. అలాగే టూవీలర్ ద్వారా నడుస్తున్న రాపిడో ఓలా ఉబర్ లాంటి సంస్థల రద్దు చేయాలి .ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి పార్లమెంట్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, సీఐటీయూ(ఎయిరత్వఫ్) ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్, రాందాస్ , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ బాయ్, పేరబోయిన మోహన్‌రావు, బిఆర్‌టియు జిల్లా నాయకులు ఎస్ కే సత్తార్ , టుసి జిల్లా అధ్యక్షులు శ్రీను, నాయకులు లక్ష్మీనారాయణ, టిఎన్‌టియుసి జిల్లా నాయకులు,రామారావు పాల్గొన్నారు.

## ఫీజులపై నియంత్రణ అవసరం

**-ఇష్టానుసారంగా ఫీజులు పెంచి నిబంధనలను అతిక్రమించిన ప్రైవేటు స్కూల్ యజమాన్యం.**

**అక్షర విజేత, ఉప్పల్ కాప్రా :**



ఇటీవల ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పెరుగుదల సామాన్య ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే లక్షల్లో ఫీజులు పెంచుతూ విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ఒక మధ్యతరగతి కుటుంబానికి ఒక్క విద్యార్థి ఏడాది చదువుకోసం లక్షల్లో ఖర్చవుతుంది. పుస్తకాలు, యూనిఫార్ములు, బ్యాగులు, కంప్యూటర్ కోర్సులు అన్నీ తమ దగ్గరే కొనాలని పాఠశాలలు, కాలేజీలు బలవంతం చేస్తున్నాయి. ఇది విద్యని వాణిజ్యంగా మార్చినట్లే," అని రవిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా హక్కు చట్టం ఉన్నా కూడా కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నాయని ఆయన విమర్శించారు. విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలంటే ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగి, ఫీజులపై కఠినమైన నియంత్రణ నిబంధనలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర విద్యా శాఖ ఈ అంశాన్ని అత్యంత ప్రాముఖ్యతతో పరిశీలించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే చర్యలు తీసుకోవాలని రవిరాజ్ రాథోడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక - మాజీ ఎంపీ నామ

**అక్షర విజేత ఖమ్మం::**



మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విశ్వాసం, న్యాయం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. మానవజాతిలో త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. మంచితనం, ధర్మబద్ధత, సేవా మార్గాన్ని గుర్తు చేసుకునే సందర్భమే మొహర్రం అని అభిప్రాయపడ్డారు. ఇమామ్ హుస్సేన్ లాంటి మహోన్నత వ్యక్తుల త్యాగాల నుంచి నేటి తరాలు నేర్చుకోవలసినవి ఎంతో ఉన్నాయని నామ పేర్కొన్నారు. ఈ రోజు త్యాగాన్ని మాత్రమే కాక, ఆ త్యాగం వెనుక ఉన్న విలువలను గుర్తు చేసుకుంటేనే నిజమైన అర్థం దక్కుతుందని అభిప్రాయపడ్డారు.

**ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
**నిరుపేదలకు అండగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ (కేసీఆర్) ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంచాల, నోముల, లింగంపల్లి గ్రామాల్లో 96 మంది గూడు లేని నిరుపేదలకు జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, వీడియో గ్రాఫ్ సమక్షంలో లాటరీ విధానం ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యే ఈ కేటాయింపులను రద్దు చేస్తూ కొత్త లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్, అనుచరులకు కేటాయించాలని ప్రయత్నిస్తున్నారు అని లబ్ధిదారులు తెలిపారు. ఈ విషయం తెలుసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి నోములలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల స్థలానికి చేరుకుని, గతంలో కేటాయించిన లబ్ధిదారులకు పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంబంధిత అధికారులను సంప్రదించి, లబ్ధిదారుల హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వారికి మంచినీటి, ఎలక్ట్రిక్ సౌకర్యాలు అందజేసేలా మంచిరెడ్డి అధికారులకు సూచించారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి చొరవతో న్యాయం జరుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు అనేక పథకాలు అందాయని వాటిలో భాగమే ఈ డబుల్ బెడ్ రూములు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, చీరాల రమేష్, బద్రీనాథ్ గుప్తా, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చెయ్యాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**





వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని నిరసన తెలియజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ మాట్లాడుతూ గత 6 ఏళ్లుగా రాష్ట్రం లో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయలేదనీ అన్నారు.దాదాపు 8400 కోట్ల రూపాయల కు పైగా పెండింగ్ లో ఉన్నాయి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చెయ్యక పోవడం వల్ల విద్యార్థులు ఇంటర్ ,డిగ్రీ,బిటెక్,నర్సింగ్ చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తమ విద్యను పూర్తి చేసుకొని ఉన్నత విద్య కు వెళ్లాలంటే సర్టిఫికెట్స్ కచ్చితంగా అవసరం కాబట్టి ప్రైవేట్ కళాశాలలు ఫీజు రీయింబర్స్మెంట్ రాలేదనీ ఆవేదనను వ్యక్తం చేశారు.కాలేజీ ఫీజు మొత్తం కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తున్నారనీ,దీని వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని,గతం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేస్తామని బహిరంగంగా ప్రకటించి ఏడాది గడుస్తున్న విడుదల చేయని దుస్థితి నెలకొందనీ అన్నారు.ప్రభుత్వాలు మారిన పాలన మారడం లేదనీ ,ప్రభుత్వ అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చెయ్యాలని లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, జిల్లా కమిటీ సభ్యులు అభిషేక్ ,సిద్దార్థ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 13న జరిగే అమ్మవారి బోనాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని

**కమిషనర్ కు వినతి పత్రం కంచె అందించిన లక్ష్మి నారాయణ, శ్రీధర్ గౌడ్, శంకర్ కాంగ్రెస్ నాయకులు రవికుమార్**



**అక్షర విజేత మహేశ్వరం**


KENCHE LAXMINARAYANA
Councillor

మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామకాలనీ లో ఈ నెల 13న జరగనున్న బోనాల పండుగ సందర్భంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోరుతూ మున్సిపల్ కమిషనర్ కికౌన్సిలర్లు, కేంచే లక్ష్మి నారాయణ, శ్రీధర్ గౌడ్, శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాస్న రవి కుమార్, వినతిపత్రం సమర్పించారు. బోనాల పండుగకు ముందుగానే ఈ ఏర్పాట్లు చేయాలని వారు కమిషనర్‌ను అభ్యర్థించారు. విద్యుత్ దీపాలు పోచమ్మ గుడి నుండి బోడ్రాయి వరకు, అలాగే దుర్గమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో తక్షణమే విద్యుత్ దీపాలు (లైట్లు) ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలోని ప్రతి వీధిలోనూ డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయించి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి.ప్రతి గల్లీలోని రోడ్లను శుభ్రపరచడంతో పాటు, గుంతలుగా మారిన ప్రదేశాల్లో మొరం వేసి రోడ్లను సరిచేయాలన్నారు. ఈ పనులన్నీ బోనాల పండుగ లోపు పూర్తి చేసినట్లయితే, కాలనీ వాసులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఘనంగా జరుపుకోవచ్చని శ్రీరామకాలనీ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వినతిపత్రంపై మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## సుభాన్ పూర్‌లో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

**రోడ్డుపైకి ఒరిగిన పట్టించుకోని వెంచర్ యజమాన్యం**
**వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో**
**వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు పాండు, కార్తీక్, శేఖర్**



**అక్షర విజేత మహేశ్వరం**



మహేశ్వరం మండలం సుభాన్ పూర్ గ్రామం లో గల క్రిష్మెంట్ అనే వెంచర్ ముందు ఆ యొక్క వెంచర్కు పోయే ఒక కరెంటు స్తంభం దుబ్బచర్ల నుండి సుభాన్ పూర్ ప్రయాణించే రోడ్డుపై ఉంది అది వచ్చిపోయే వెహికల్స్ నిరంతరం ఆ రహదారి నుండి స్కూల్ బస్సులు, మరియు ఆర్టీసీ బస్సులు, ప్రజల గాని ఇబ్బందికరంగా ఉంది అది కరెంట్ షాక్ వచ్చే అవకాశం కూడా ఉంది వారికి ఎన్ని సార్లు చెప్పిన అందించకపోవడంతో ఈరోజు గ్రామ బీజేపీ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ ఎర్ర పాండు గారు బూతు అధ్యక్షులు ఎర్ర కార్తీక్, మధురమోని శేఖర్, గౌరవనీయులైన మహేశ్వరం ఎంపీడీఓ,ని కలిసి వారికి విషయం తెలియజేయడం జరిగింది. ఇలాంటి వాటిపై వెంటనే స్పందించాలని కోరాము ఆలా ఉంటే ఎవరికైనా షాక్ వచ్చి ప్రమాదం జరిగే అవకాశం ఉంది గనుక దీన్ని వెంటనే తీయించగలరని కోరడం జరిగింది.

# భాజపా నూతన రాష్ట్ర అధ్యక్షుడును కలిసిన నెల్లూరి

**-రామచంద్రరావును సన్మానించిన జిల్లా నేతలు.**
**-జిల్లాలో పార్టీ బలోపేతంపై సూచనలు.**



అక్షర విజేత ఖమ్మం:-

తెలంగాణ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు శనివారం హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా చర్చ జరిపారు. బూత్ స్థాయిలో కార్యకర్తల శక్తిని పెంచడం, గ్రామీణ స్థాయిలో పార్టీకి మరింత ఆదరణను సంపాదించడం, యువతను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే అంశాలపై ఇద్దరు నేతలు మంతనాలు జరిపారు.

నూతన అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత చొరవగా, ప్రజలకు చేరువ అయ్యే విధంగా నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. ఖమ్మం జిల్లా బీజేపీ కూడా అదే దిశగా కృషి చేస్తుందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సమావేశం సందర్భంగా నాయకులు పార్టీ ఐక్యత, గడ్డపై బలపడే అంశాలను చర్చించినట్టు సమాచారం. పార్టీ లోపల విభేదాలు ఉండకూడదని, నూతన శక్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు సూచించారు. పార్టీలో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కార్యకర్తలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో బీజేపీకి మరింత బలం చేకూర్చేందుకు కార్యాచరణ రూపకల్పన చేసేందుకు రాష్ట్ర నేతలతో సమన్వయం కొనసాగుతుందని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా రవికుమార్, గంట్యాల విద్యాసాగర్ , సన్నే ఉదయ ప్రతాప్ , మందడపు సుబ్బారావు, నెల్లూరు బెనర్జీ తదితరులు ఉన్నారు.

## శాసన సభాపతి ప్రసాద్ కుమార్‌ను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు లేదు

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను విమర్శించే స్థాయి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ కు లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయ కుడు వేమారెడ్డి అన్నారు. శనివారం మోమిన్ పేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్ ప్రాంత శాసనసభ్యునిగా తెలంగాణ శాసన సభాపతిగా ఉన్న ప్రసాద్ కుమార్ వికారాబాద్ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న ప్రసాద్ కుమార్ ను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడి మెతుకు ఆనంద్ ఇతర బి ఆర్ యస్ కార్యకర్తలు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించేందుకు కృషి చేస్తున్న ప్రసాద్ కుమార్ ను ఎలా విమర్శిస్తారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అని ఆయన అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నోరు అదుపులో పెట్టుకుని ప్రజాసేవకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన సూచించారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిజామాబాద్ కమీషనరేట్‌లో పలువురు ఎస్సైల బదిలీలు

జిల్లాలో తొలిసారి ఎస్‌హెచ్‌ఓలు మహిళల ఎస్ఐలకు అవకాశం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ ( బాసర జోన్ 2) పరధిలో పనిచేస్తున్న ఎస్ఐ లను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 14 మందిని ఎస్సైలను బదిలీ చేయగా అందులో 7 గురు కొత్త ఎస్ఐలకు పోస్టింగ్ లు ఇవ్వగా, మిగితా ఏడుగురిని వీఆర్ కు పంపుతున్న ఉత్తర్వులు వెలువడ్డాయి. నిజామాబాద్ వీఆర్ లో ఉన్న కొత్త ఎస్ఐలలో సిరికోండ ఎస్ హెచ్ ఓ గా మామిడిపల్లి కళ్యాణిని నియమించగా, మోపాల్ ఎస్ హెచ్ ఓగా సి హెచ్ సుస్మీతను, మెండోరా ఎస్ హెచ్ ఓగా జాదవ్ సుహసిని నియమించారు. వీఆర్ లో ఉన్న పడాలా రాజేశ్వర్ ను ఎర్గట్లకు, కలమడుగు కిరణ్ పాల్ లను మూడవ టౌన్ రెండవ ఎస్ఐగా, కావల్ల శైలెంధర్ ను బాల్కోండ ఎస్ హెచ్ ఓగా, ముత్యాల రామును ఎడపల్లి ఎస్ హెచ్ ఓగా నియమించారు. సిరికోండ ఎస్ హెచ్ ఓ రామును , మోపాల్ ఎస్ హెచ్ ఓ యాదగిరి, ఎడపల్లి ఎస్ హెచ్ ఓ వంశీ క్రిష్ణ, మోండోరా ఎస్ హెచ్ ఓ యాసర్ ఆరాఫత్ ను, ఎర్గట్ల ఎస్ హెచ్ ఓ బి రాములను నిజామాబాద్ వీఆర్ కు బదిలి చేయగా, బాల్కోండ ఎస్ హెచ్ఓ నరేష్, మోర్తాడ్ ఎస్ హెచ్ ఓ విక్రంలను అదిలాబాద్ విఆర్ లకు అటాచ్ చేశారు.

## బీకాంలో ఆర్జేసి విద్యార్థికి ఖమ్మం ఫస్ట్



అక్షర విజేత ఖమ్మం:-



కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థి మానస ప్రతిభ కనబరిచి 8.62 సీజీపీఏ పాయింట్లతో బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్దులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. గతం లో కూడా బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు తెలిపారు. దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం మానస ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల పేర్లతో వసూళ్లకు వస్తే కేసులు పెట్టండి.. నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్..!



అక్షర విజేత, హనుమకొండ

హన్మకొండ జిల్లాలోని వివిధ ప్రభుత్వ హాస్టళ్లకు విద్యార్థి సంఘాల పేరుతో చందాలకు గాని, వసూళ్లకు గాని పాల్పడితే కేసులు నమోదు చేయండి అని అధికారులను నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ సూచించారు. సంఘాల వారికి మామూలు ఇవ్వడం వల్ల హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువవుతుందని ఆయన అన్నారు. హాస్టల్లో హెడ్మాస్టర్లు వార్డెన్లు తప్పు చేయవద్దని మధ్య దళారులకు భయపడి వారికి మామూలు ఇవ్వకూడదని ఆయన అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని జులై వాడలో గల బాలిక ఆశ్రమ ఉన్నత పాఠశాలలను జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని 400 మందికి పైగా ఉండే విద్యార్థుల కోసం కనీస సౌకర్యాయాలు కరువయ్యాయని ఆయన అన్నాడు. పాఠశాల అంటే విద్యాబుద్ధులే కాదు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆరోగ్యకరమైన ఆహారం అందేలా చూడాలని ఆయన అన్నారు. విద్యార్థులకు కేటాయించే నిధులతో విద్యార్థి సంఘాలు వసూళ్లకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. విద్యార్థులు పోటీ తత్వంతో చదువులో పోటీ పడాలని 100కు 100% మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఎన్సిసి స్కౌట్స్ లతో పాటు క్రీడలలో విద్యార్థులను జాతీయస్థాయిలోకి తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆర్డీవో రమేష్ రాథోడ్ ఐటీడీఏ ఏపీవో వసంత్ జాదవ్ హనుమకొండ డిటిడిఓ ప్రేమకల వరంగల్ డిటిడిఓ సౌజన్య ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్ మాజీ ఎంపీటీసీ సోము కేయూ విద్యార్థి సంఘం నాయకులు గుగులోతు రాజు నాయక్ విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు అజ్మీర వెంకట్ గో ర్ జిల్లా అధ్యక్షులు తేజవత్ ఫణికుమార్ లతోపాటు విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపైనుంచి పడిన వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ద్విచక్రవాహనంపై వెళుతున్న వ్యక్తి అనారోగ్యంతో ఒక్కసారిగా కిందపడడంతో అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంటనే స్పందించి కాపాడి మానవత్వం చాటుకున్నారు. శనివారం మధ్యాహ్నం నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా వద్ద ద్విచక్రవాహనంపై వెళుతున్న వ్యక్తి ఒక్కసారిగా బిపి తక్కువకావడంతో పక్షవాతం వచ్చి అదుపుతప్పి కిందపడి గాయాలపాలయ్యాడు. దీంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ గమనించి వెంటనే స్థానికంగా ఉన్న ఆర్ఎంపితో సపర్యలు చేసి ప్రాథమిక చికిత్స అందించి అంబులెన్సులో ఆసుపత్రికి పంపించారు. ఈ విషయం తెలుసుకున్న ఎసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ పిఎస్ ఎస్ హెచ్ఓ ప్రసాద్ లు కానిస్టేబుల్ ను అభినందించారు.

## పేదింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్



అక్షర విజేత గజ్వేల్ :

గత పది సంవత్సరాల నుండి పేదల సొంతింటి కల సహకారం కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల తో కళా సహకారమవుతుందని, ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం అని వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో ఎంపీవో సత్యనారయణ వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు యాదవ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పబ్బల మనీషా రాజు లకు ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. సందర్భంగాపత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నాగభూషణం, మర్కూక్ మండల సేవాదళ్ అధ్యక్షులు వనం ఆంజనేయులు యాదవ్, పత్తి ఆంజనేయులు యాదవ్, పత్తి శంకర్,రవి గౌడ్, బక్కల రాజు, పి రాజు, బాబు, అఖిల్,బాల నర్సింలు,లింగ ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలి

పెన్షనర్ల సంఘ అధ్యక్షులు పరిశ పుల్లయ్య.



అక్షర విజేత ఖమ్మం:-

ఉద్యోగవిరమణచేసిన పెన్షనర్లకు చెల్లించాల్సిన మొత్తాలు సత్వరం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక కృషిభవన్ లో జరిగిన పెన్షనర్ల సమావేశానికి అధ్యక్షత వహించిన పరిశపుల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసి సంవత్సరం గడచినా, బకాయిలు చెల్లించటంలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా పలువురు పెన్షనర్లు మరణించారని, ఇప్పటికైనా పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు సత్వరం చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షనర్లకు చెల్లింపులు ప్రారంభించకపోతే రాబోయే రోజుల్లో పెన్షనర్ల ఉద్యమాలకు సిద్దం కావాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పరిశపుల్లయ్య పిలుపిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు పెన్షనర్లను ఆందోళనకు గురిచేస్తున్నాయని, ఐక్యతతో సాధించిన హక్కులకు ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చేయత్నాలను తిప్పికొట్టాలని ఉపాధ్యాయ సంఘ పూర్వ ప్రధాన కార్యదర్శి విమనోహరరాజు పెన్షనర్లను కోరారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం చేస్తున్న కృషి తో పలువురు పెన్షనర్లు సకాలంలో పెన్షన్ తీసుకుంటున్నారని, పెన్షనర్లను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తున్నట్టు ప్రధానకార్యదర్శి రాయలరవికుమార్ తెలిపారు. సమావేశంలో భాస్కరాచారి,పి. వీరభద్రరావు, మేరిఏసుపాదం, పివిఆర్కేప్రసాద్, లక్ష్మి సుజాత, అంజలి, వెంకటేశ్వర్లు, హుస్సేన్, రవీంద్ర, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు.!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.

హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి శుభాకాంక్షలు అని శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. హిందువుల ఆచారాలను పాటిస్తూ సత్యం, శాంతి సేవ మార్గంలో, ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ భగవంతుని దయవల్ల పాడిపంటలతో సుఖసంతోషాలతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని ఐశ్వర్యాన్ని ఆనందింపచేయాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

## నారపాటి.జీవన్ బాబు కుటుంబానికి అండగా భూక్యా సురేష్ నాయక్



అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ:ఃః

శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగం నగర్ కి చెందిన నారపాటి.జీవన్ బాబు (55), అనారోగ్య సమస్యల కారణంగాఇటీవలమృతిచెందారు. నిరుపేద కుటుంబం కావడంతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ నందు రేపు జరగబోయే దశ దిన కర్మ కార్యక్రమ నిమిత్తం తన సొంత నిధులు 3000 రూపాయలు ఆర్థిక సహాయం మరియు అర క్వింటా బియ్యం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,నాగయ్య,కళ్లెం. శేష్ రెడ్డి, సాయి,అబ్దుల్,కృష్ణ,ప్రియాంక,నవీన్ మెఫే మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఏరియా ఆస్పత్రి ఆకస్మికతనికి చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్..!

- వైద్య సిబ్బందిపై మండిపడ్డ కలెక్టర్..
- ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలంటూ సూచన



అక్షర విజేత, పరకాల/ హన్మకొండ.

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ శనివారం రోజు ఆకస్మికంగా పరకాల ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. 30 పడకల సివిల్ ఆస్పత్రి స్థాయి నుండి ఏరియా ఆస్పత్రిగా అప్డేట్ అయినందున ఓ.పి సహా తదితర రికార్డ్స్ ఆన్లైన్ ప్రక్రియ ద్వారా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కొన్ని రికార్డ్స్ నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల వైద్య సిబ్బందిపై కలెక్టర్ మండిపడ్డారు. ఆస్పత్రిలోని వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పేషెంట్స్, అటెండెట్స్ కు ఇస్తున్న ఆహార మెనూను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలోని వివిధ రకాల వైద్య పరికరాలను పరిశీలించారు. ఎక్స్రే మిషన్ సరిగా పనిచేయడం లేదని వైద్య సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఈ విషయమై కలక్టర్ మాట్లాడుతూ.. ప్రయివేటు కంపెనీ వద్ద రిపేర్ చేయించాలని, అందుకు సంబంధించిన మెయింటెనెన్స్ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు.

ఆస్పత్రికి సంబంధించిన పలు సమస్యలను సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణాన్ని సందర్శించి నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్టర్ ప్రేమ్, డి.ఇ రాజశేఖర్ లను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలంటూ కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. రెండు, మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలంటూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పరకాల ఆర్డీఓ డాక్టర్ కే. నారాయణ, తహశీల్దార్ తోట. విజయలక్ష్మి, ఎం.పీ.డీ.వో పెద్ది ఆంజనేయులు, ఏరియా ఆస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి వీధిలో మంచినీటి సమస్యకు త్వరిత పరిష్కారం

అధికారుల సత్వర చర్యలపై ప్రజల హర్షం



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

మారుతి వీధి మరియు బండిమెట్ ప్రాంతాలలో గత వారం రోజులుగా మంచినీటి సరఫరా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారి అవసరాలకు గలపటినీరు లభించక, స్థానికులు సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు సత్వర స్పందన చూపారు. సప్లై రోజున మేనేజర్ మనోహర్ మరియు లైన్మెన్ లక్ష్మణ్ స్వయంగా మారుతి వీధి మరియు బండిమెట్ ప్రాంతాలకు వచ్చి, సమస్యలను పరిశీలించారు. వాటర్ పైప్ లైన్లలో ఉండే ముడిబందీలు, ప్రెజర్ తక్కువగా ఉండటం, ట్యాంకుల నుంచి సరైన సమయంలో నీరు విడుదల కాకపోవడం వంటి అంశాలను గుర్తించి, తగిన చర్యలు చేపట్టారు. అధికారుల విజిట్ అనంతరం తక్షణమే మర్డ్లు, వాల్వ్లను సరిచేసి నీటి సరఫరా పునరుద్ధరించబడింది. దీంతో ఆ ప్రాంత ప్రజలకు కొంత ఊరట లభించింది. ఈ సందర్భంగా స్థానికులు స్పందిస్తూ నలుగురికి చెప్పినా వినిపించని సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించిన అధికారులకు కృతజ్ఞతలని పేర్కొన్నారు. ఇంకా, ఇలాంటివి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు కోరుతున్నారు. ప్రజల ఫిర్యాదులపై ఇలా సత్వర స్పందన తెలియజేయడం వల్ల ప్రజలు ప్రభుత్వంపై, అధికారులు తీసుకునే చర్యలపై విశ్వాసం పెరుగుతుందని స్థానిక కార్పొరేటర్ కొంటాం దీపిక అభిప్రాయపడ్డారు.



# ఘనంగా ప్రారంభమైన ఆశాడి త్రి రాత్రోత్సవాలు

### అనుగ్రహ భాషణం చేసిన పుష్పగిరి పీఠాధిపతి విద్యా శంకర భారతి స్వామి





అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాండురంగ ఆశ్రమంలో 94 ఆశాడి త్రి రాత్రోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వస్తి పుణ్యాహవాచనంతో క్రతువు మొదలైంది.పుష్పగిరి పీఠాధిపతి విద్యా శంకర భారతి స్వామి వారు విశిష్ట అతిథిగా వేంచేసి అనుగ్రహ భాషణం చేశారు.అందరినీ శీర్వదించారు.అనంతరం త్రి రాత్రోత్సవాల్లో భాగంగా అఖండ భగవాన్ నామ క్రతువు సంప్రదాయబద్ధంగా ప్రారంభమైంది. హార్మోనియం తాళాలు తబలాలు చేత బూని తన్మయత్వంతో భక్తులు మైమరచి పాండురంగని భజనలో మమేకమయ్యారు.మరోవైపు స్వామివారికి గోక్షిరాభిషేకంతో విశేష అభిషేకం లక్ష పుష్పార్చన పురుష సూక్త అర్చన వైభవోపేతంగా జరిగాయి. అందరూ భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. తొలి ఏకాదశి అయిన ఆదివారం రోజు నిరంతరం స్వామి దర్శనం అందుబాటులో ఉంటుందని భక్తులకు జల్లు స్నానం, ఉపహారం, తేనీరు సేవలు నిరంతరం అందు బాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. భోజనం కంటే భజన గొప్పది: విద్యా శంకర భారతి స్వామి భోజనం కంటే భజన గొప్పదని. . ప్రతి ఒక్కరూ తప్పకుండా రోజు సాయంత్రం భగవాన్ నామస్మరణ చేయాలని భగవంతుని అనుగ్రహం పొందాలని స్వామివారు సూచించారు. ఓవైపు నాదం మరోవైపు సాధం (అన్నదానం) తో నిరంతరం అలరారే పాండురంగ ఆశ్రమం అంటే తనకు ఎంతో ఇష్టమని అందుకే తరచూ వస్తుంటానని స్వామి వారు చెప్పారు.తొలి ఏకాదశి పర్వదినాన ప్రతి ఒక్కరూ నిరంతరం భగవాన్ నామస్మరణ చేసి తరించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు వచ్చే ఏకాదశి రోజు ఉపవాసం ఉంటే ఎంతో పుణ్యం అని కనీసం తొలి ఏకాదశి రోజైనా ఉపవాస దీక్ష చేస్తే సంవత్సరం మొత్తం ఉపవాసం చేసిన పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండలం యూత్ ప్రధాన కార్యదర్శిగా పొలగోని వెంకన్న గౌడ్

అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలోని కోరుట్ల గ్రామానికి చెందిన పోలగోని వెంకన్న గౌడ్ ప్రధాన కార్యదర్శిగా సామజిక వేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్బంగా పొలగోని

వెంకన్న గౌడ్ మాట్లాడుతు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.అన్ని గ్రామాల్లో బిసి కమిటీ నిర్మాణం, బీసీ సమస్యలపై, బీసీలను చైతన్యం చేస్తూ,42 శాతం రిజర్వేషన్ పై ప్రభుత్వ మొండి వైఖరిని అందరికి వివరిస్తూ బిసిల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు.



## ఓడిపోయిన డైరెక్టర్లతో సర్వారం సహకార సంఘం ఎన్నిక ఎన్నిక




అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి మండలం సర్వారం సొసైటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ అరాచకం సృష్టించి గతంలో పిఎసిఎస్ చైర్మన్ గా మెజారిటీ సభ్యులతో వీరంరెడ్డి శంబిరెడ్డి రెండుసార్లు కావాలని అవిశ్వాస తీర్మానం పెట్టిన కూడా రెండుసార్లు నెగ్గటం జరిగినది,అప్పుడు కాంగ్రెస్ పార్టీకి సంబంధిత డైరెక్టర్లు సిగ్గుతో తలదించుకొని రాజీనామా చేయడం జరిగింది,రాజీనామా చేసిన వారిని సూర్యపేట డిసిఓ గా పనిచేస్తున్న పద్మజ కాంగ్రెస్ పార్టీలో చేరితేనే నీ పదవి ఉంటది లేకుంటే నిన్ను తొలగించటం జరుగుతుంది అని చెప్పటం జరిగినది,ఒక అధికారిగా కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో రాజీనామా చేసిన డైరెక్టర్లను కార్యవర్గంలోకి తీసుకొని అధికార పార్టీ వాళ్ళ అండదండలతో దీనిని దుర్వినియోగం చేయటం జరుగుతుంది,రాబోయే రోజులలో మా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది మా కార్యకర్తలకు జరిగే అన్యాయాన్ని తప్పకుండా బుద్ధి చెబుతాం,6 గ్యారంటీలు హామీ ఇచ్చి నెరవేర్చకుంట బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,గరిడేపల్లి మండలం వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కీతవారిగూడెం మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు, సర్వారం పిఎసిఎస్ డైరెక్టర్లు గూగులోతు హేమ్లా నాయక్, నెట్టే రాజ్యం,నందిపాటి ముత్తమ్మ,కందుల గోవిందరెడ్డి, గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలం నెట్టే సైదయ్య,మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కీత నాగరాజు,మండల సోషల్ మీడియా నాయకులు తెలపాటి నరేష్, కీతవారిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, నాయకులు సుక్క, సాయి మాజీ నీటి సంఘం డైరెక్టర్ గుగులోతు వెంకట్రామ,గారకుంట తండా గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు నరేందర్,సాంపూ నాయక్,నాగరాజు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వారం వ్యవసాయ సహకార సంఘం నూతన కమిటీ

చైర్మన్ గా పెండెం ముత్యాలు గౌడ్



అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి లోని సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర సహకార సంఘం రిజిస్టర్ మరియు కమిషనర్ సర్వారం వ్యవసాయ సహకార సంఘం ను అన్ అఫీషియల్ కమిటీని నియమిస్తూ జీవో జారీ చేయడం జరిగింది. ఇట్టి జీవో ఆధారంగా జిల్లా సహకార అధికారి సూర్యాపేట, పర్సన్ ఇంచార్జ్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు గా చైర్మన్గా ఎన్నికైన పెండెం ముత్యాలు గౌడ్ తెలిపారు. వైస్ చైర్మన్ గా గుమ్మడిల్లి కృష్ణకుమారి డైరెక్టర్లుగా దొంతగాని ఎల్లయ్య పెండ్యం కోటేశ్వరరావు ఎడవల్లి వెంకటరెడ్డి. సుధాకర్ రెడ్డి. రమేష్. యోహాను కొత్త చంద్రారెడ్డి. గట్టికుప్పల లక్ష్మారెడ్డి.నూతన పాలకవర్గ కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.



# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తులపై నివేదిక అందించాలి.
-రెసిడెన్షియల్ విద్యా సంస్థల నుంచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి.
-ఖమ్మం నగరంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన జిల్లా కలెక్టర్.



అక్షర విజేత ఖమ్మం:

రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికలు), కోయచిలక క్రాస్ రోడ్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

సోషల్ వెల్ఫేర్ గురుకులం లో కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం, గురుకులంలోని వాటర్ ట్యాంక్ కు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకులంలోని డార్మెంటరీ, టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసు కున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ లో టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బస్టాండ్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో 10 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా రెండు డార్మెంటరీ బ్లాక్ ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు రూమ్ లను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో చదువుకొని ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని, మన జిల్లా నుంచి కూడా గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు. అనంతరం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద గలమైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులకు ప్రతి రోజూ కొంత సమయం చదువుకొనే విధంగా, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం బాగా చదువుకుంటే చాలా అవకాశాలు మనకు ఎదురు చూస్తాయని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వద్ద ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పాఠశాలలో అవసరమైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

మహాత్మా జ్యోతి బా పూలే విద్యా సంస్థ వద్ద స్ట్రీట్ లైట్ సమస్య, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయాలని, టాయిలెట్ బాక్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపా రాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ప్రిన్సిపాళ్లు విజయదుర్గా, శైలజ, రాజ్యలక్ష్మి, ఆర్ఎల్సి అరుణకుమారి, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

అక్షర విజేత, మోర్తాడ్ :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని కమ్మర్ పల్లి ఎంపీడీవో రాజు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కోనాపూర్ ఇనాయత్ నగర్ కోనసముందర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు లబ్ధిదారులు త్వరగా చేపడితే విడుతల వారిగా లబ్ధిదారులకు బిల్లులను అందజేస్తామని అన్నారు. వనమహోత్సవం సందర్భంగా ఫిట్టింగ్ ప్రగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హెర్బల్ లైఫ్ ద్వారా ఆరోగ్యం,ఆదాయం, గౌరవం

అక్షర విజేత బెల్లంపల్లి





బెల్లంపల్లి పట్టణంలోని బాలాజీ ఏసి ఫంక్షన్ హాల్ లో పట్టణంలోని ప్రముఖ వెల్నెస్ సెంటర్ ఎల్ కే న్యూట్రిషన్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వ్యాఖ్యాతగా రాజమండ్రి నుండి పోసిస్ సోనియా దంపతులు హాజరయ్యారు, హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ ద్వారా ప్రజలకు అధిక బరువు వల్ల కలిగే నష్టాలను వివరించారు, అలాగే హెర్బల్ లైఫ్ ద్వారా ఆదాయ మార్గాలు కూడా ఉన్నాయని, అందరూ హెర్బల్ లైఫ్ ప్రొడక్ట్స్ వాడి తద్వారా వాటి ఫలితాలను పొందాలని వివరించారు, స్థానిక ఎల్ కె న్యూట్రిషన్ నిర్వాహకురాలు కవిత లక్ష్మణ్ దంపతులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ కే న్యూట్రిషన్లో హెర్బల్ లైఫ్ ప్రొడక్ట్స్ వాడి తాము ఎంతో ఫలితం పొందామని పాల్గొన్న సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఎల్ కే న్యూట్రీషియన్ వినియోగదారులు పాల్గొన్నారు.

## కళాశాలల మరమ్మతులు, కనీస వసతుల కల్పనకు 3 కోట్ల 23 లక్షలు మంజూరు

జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

అక్షర విజేత,
నిజామాబాద్ ప్రతినిధి :



నిజామాబాద్ జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులు, మంచినీటి వసతి, కరెంటు రిపేర్లు, ఇతర కనీస వసతుల నిమిత్తం 3 కోట్ల 23 లక్షల ఒక వెయ్యి రూపాయలను రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య మంజూరు చేశారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు 30 లక్షలు, నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలకు 56 లక్షలు, డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 14 లక్షలు, మాక్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షలు, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 26 లక్షల 35వేలు, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 20 లక్షల 50 వేలు, బోధన్ మధుమలాంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షల 70 వేలు, ఆర్మూర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 16 లక్షలు, ఆర్మూర్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 24 లక్షలు, భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 18 లక్షలు, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తొమ్మిది లక్షలు, బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 33 లక్షల 5 వేలు, ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 25 లక్షలు, కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 30 లక్షల 50 వేల చొప్పున మంజూరైనట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. ఇంటర్ విద్య బలోపేతం కోసం కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మంచినీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, కళాశాలలకు సున్నం వేయడం, ఇతర చిన్న చిన్న మరమ్మతులు, ఫర్నిచర్, విద్యార్థులకు బెంచీలు, బ్లాక్ బోర్డుల నిర్మాణానికి ఈ నిధులను వెచ్చించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.

## శివంపేటలో ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి.



అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు చింతల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరైనారు. శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, శివంపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలిమామిడి నవీన్ గుప్తా, మాజీ జెడ్పిటిసి కమలాపూల్ సింగ్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎలకుర్తి జెడ్పి పాఠశాల నుండి బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన నలుగురు విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులనుఅభినందించిన హెచ్ఎం
పాఠశాల హెచ్ఎం అమరెందర్ రెడ్డి
అధ్యాపక బృందానికి స్థానికుల ప్రశంసలు

అక్షరవిజేత,పాపన్నపేట



బాసర ట్రిపుల్ ఐటి ఇంజనీరింగ్ ఆరేళ్ళ ఇంటిగ్రేటెడ్ బిటెక్ విద్యాభ్యాసనకు ఎలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి జాహ్నవి, బి సంగీత, కె దివ్య, బి సునీత లు ఎంపికయ్యారు. బాసర రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటి యూనివర్సిటీ 2025-26 సెలెక్టెడ్ అభ్యర్థుల జాబితా విడుదల,చేయగా, ఎలకుర్తి జెడ్పి పాఠశాల విద్యార్థులు నలుగురు ఎంపికై ప్రభంజనం సృష్టించారు. ఎలకుర్తి పాఠశాల నుండి ట్రిపుల్ ఐటి బిటెక్ ఇంజనీరింగ్ విద్యకు జాహ్నవి,సంగీత,దివ్య,సునీతలు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరెందర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, సంతోషం వ్యక్తం చేశారు.ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల హెచ్ఎం అమరెందర్ రెడ్డి, సంబంధిత సబ్జెక్టు టీచర్స్, అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.నాణ్యమైనవిద్యను బోధించడం వల్లనే గ్రామీణ పాఠశాల నుండి నలుగురు ఎంపిక కావడం హర్షించదగ్గ విశయమన్నారు.మెదక్ జిల్లాలో 78 విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైతే ఎలకుర్తి పాఠశాల నుండి నలుగురు ఎంపిక కావడం సంతోషాదాయకమని పాఠశాల హెచ్ఎం, అధ్యాపక బృందాన్ని స్థానికులు అభినందించారు.

## సనత్ నగర్ అసెంబ్లీ పరిధిలో ఆలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

మహంకాళి దేవాలయంలో సనత్ నగర్ అసెంబ్లీ పరిధిలో దేవాలయాలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమ ఆధ్వర్యంలో ఆలయాలకు నిధుల రూపంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. దేవాలయ అభివృద్ధి కోసం తీసుకున్న ఈ చర్యపై భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, బిజెపి నాయకురాలు కొంటాం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# 'వెలివేత'ఎవరి సంస్కృతి

**డా.పసునూరి రవీందర్ సామాజిక విశ్లేషకులు.**
**బ్రాహ్మణులను వెలివేసిన యాదవ సమాజం.**






అక్షర విజేత ఖమ్మం:-

ఒక యాదవుడు భాగవత కథలు చెప్పడం ఏమిటి? అవి బ్రాహ్మణులు మాత్రమే చెప్పాలంటూ అందుకు శిక్షగా సదరు యాదవుడిపై మూకుమ్మడి దాడి చేశారు బ్రాహ్మణ పురోహితులు. అంతేకాదు ఆ పని చేసినందుకు దానిని పాపంగా భావించి శిరోముండనమే దానికి సరైన శిక్ష అని గుండు గీశారు. అయినాసరే తమ కోపం చల్లారక పోవడంతో అతడి మీద మూత్రం పోసి, ఒక బ్రాహ్మణ స్త్రీ కాళ్లు మొక్కించారు. "ఎంత ధైర్యం నీకు, బ్రాహ్మణుల ఊరిలోకి వచ్చి భాగవతం చెప్తావా?!" అంటూ తీవ్రంగా అవమానించారు. ఇది జరిగింది ఉత్తరప్రదేశ్లోని ఎతావా జిల్లా దండార్పూర్ అనే గ్రామంలో. దీనికి పొరుగూరున ఉండే ముకుత్ మణి యాదవ్, సంత్ సింగ్ యాదవ్ ఇద్దరూ అన్నదమ్ములు. వీరు గతంలో ఒక బడిలో పని చేసినప్పటికీ, ఆ బడిని ప్రభుత్వం మూసివేసింది. దీంతో బతుకుదెరువు కోసం భాగవత కథలను చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నెల 21న జరిగింది ఈ ఘోరం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన ఈ ఘటనపై కేవలం యాదవులు, యాదవ సంఘాలు మాత్రమే స్పందించడం సిగ్గుచేటు. అదే ఉత్తరప్రదేశ్లో ఒక ప్రకటన కొన్ని గ్రామాల్లో వెలసింది. అదే ఇప్పుడు ఆశ్చర్యం కలిగిస్తోంది. "ఈ గ్రామంలో బ్రాహ్మణులకు ప్రవేశం లేదు. ఎలాంటి క్రతువుల్లో కూడా బ్రాహ్మణులను పిలవరాదు"అనేది ఆ ప్రకటన సారాంశం. ఒక రకంగా బ్రాహ్మణులను యాదవులు వెలివేశారు. నిజానికి ఇది చాలా అరుదైన సంఘటన. ఎక్కడైనా ఆధిపత్య కులాలే కింది కులాలను వెలేస్తాయి. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్లోని కొన్ని గ్రామాల్లో మాత్రం ఇట్లా బ్రాహ్మణులను వెలివేసి దేశం తలతిప్పి చూసేలా చేశారు అక్కడి యాదవులు. దీని ప్రతిస్పందనగా తెలంగాణతో పాటు మరికొన్ని చోట్ల కూడా యాదవులు దీనిపై స్పందించి "ఔను, మా యాదవులకు గుండు కొట్టించిన బ్రాహ్మణులను ఇప్పటి నుండి మేం మా ఇండ్లల్లో జరిగే ఏ కార్యక్రమానికి కూడా బ్రాహ్మణులను పిలవం"అని తీర్మానించారు. ఉత్తరప్రదేశ్లో జరిగిన ఈ ఘటనకు కారకులైన దండార్పూర్ నివాసులైన ఆశిశ్ తివారి, ఉత్తమ్కుమార్ అవాస్థి, నిక్కి అవాస్థి, మను దూబే అనబడే బ్రాహ్మణులు ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు.

శూద్రులు భాగవతం చెప్పడం బ్రాహ్మణులకు పాపంగా తోచింది. అది సహజమే. ఎందుకంటే వారికి మనుస్మృతి అదే బోధించింది. బ్రహ్మ ముఖం నుండి పుట్టినవారు బ్రాహ్మణులు కాబట్టి బోధించడం అనే పని వారు మాత్రమే చేయాలని భావిస్తారు. అదే బ్రహ్మ భుజాల నుండి పుట్టిన క్షత్రియులు రాజ్యం చేయాలని విశ్వసిస్తారు. బ్రహ్మ తొడల నుండి పుట్టిన వైశ్యులు వ్యాపారాలు చేయాలని నమ్ముతారు. ఇక బ్రహ్మ పాదాల నుండి పుట్టిన శూద్రులు మాత్రం పై మూడు వర్ణాలకు సేవ చేయాలని వీరి మెదళ్లలో నాటాడు మనువు. అందుకే వారు ఒక యాదవుడు భాగవతం చెప్పడాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఇదే చాతుర్వర్ణ వ్యవస్థ. ఇదే సనాతన ధర్మం అంటే. ఏ కులం వారు ఆ కులం పనే చేయాలి తప్ప, మరో పని చేస్తే నాలుకలు కోస్తారు, చెవుల్లో సీసం పోస్తారు. ఇంకా నయం ఈ ఘటలో వీరు నాలుకలు కోయలేదు, అలాగే చెవుల్లో సీసం పోయలేదు. అంతకంటే దారుణంగా మూత్రం మాత్రం పోశారు. ఇంత దారుణమైన అవమానం మరొకటి ఉంటుందా? భాగవతం చెప్పడానికి యాదవులకు హక్కు లేదన్నది బ్రాహ్మణ సమాజ అభిప్రాయం. అందుకే వాళ్లు దాన్ని తమ హక్కుగా భావించి ఇంతకు తెగించారు. అసలు పశుపాలకుడైన కృష్ణుడు యాదవుడే. మరి తమ కులదైవం యొక్క చరిత్రను చెప్పుకునే హక్కు కూడా కనీసం యాదవులకు లేదని వారిని ఇట్లా శిక్షించడం ఎంత దారుణమైన విషయమో ఇప్పుడు సభ్య సమాజం ఆలోచించాలి. బ్రాహ్మణ విద్యావంతులు కూడా దీని గురించి యోచించాలి. ఎందుకంటే బ్రాహ్మణుల్లో ఇలాంటి ఛాందస మూరు?లే కాదు విద్యావంతులు, ప్రగతిశీలురు కూడా ఉన్నారు. ఇవాళ బ్రాహ్మణులను ఉత్తరప్రదేశ్లో యాదవ సమాజం వెలివేస్తున్నది. చరిత్రలో వెలివేయడాన్ని అత్యంత ఎక్కువగా పాటించిందే బ్రాహ్మణ సమాజం. మనువు చెప్పిన కులవ్యవస్థను కాదని ఎవ్వరైనా హద్దు మీరితే వారి నిర్మూలనకు సైతం వెనకాడలేదు. హిందూ పురాణ ఇతిహాసాల్లో మనకు ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు కనిపిస్తాయి. దళితుడైన శంభుకుడు వేదాలు పఠించాడని తల నరికారు. ఎరుకలి వాడైన ఏకలవ్యుడు విలువిద్య నేర్చాడని గురుదక్షిణ పేరుతో వేలు తొలగించారు. ఇట్లా చెప్పుకుంటూ పోతే చరిత్ర పొడుగునా ఇలాంటి అన్యాయాలే కనిపిస్తాయి. భారత దేశంలో వెలివేతలకు చాలా సుదీర్ఘమైన చరిత్ర ఉంది. ఆర్యులు తమ దండయాత్ర తరువాత యుద్ధంలో ఓడిపోయిన ప్రజలను అంటరాని వారిగా చిత్రించారు. అట్లా వారికి తరతరాల వెలివేతను బహుకరించారు. మూడువేల యేండ్లుగా ఈ దేశంలో దళితులు నేటికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వెలివేతను అనుభవిస్తూనే ఉన్నారు. వారు తక్కువ కులంవారని, అంటరానివారని, వారు నీచమైన వృత్తులు చేస్తారని, వారు చదువు, జ్ఞానం లేని వారని రకరకాల పేర్లతో ద్విజవర్గం దారుణమైన వివక్షను వారి మీద నెరిపింది. దీంతో వారికి వేలయేండ్లుగా హక్కులు లేకుండా పోయాయి. కనీసం సాటి మనిషిగా చూడడానికి కూడా మనువాదం అంగీకరించలేదు. దీంతో వారు ఊరికి దూరంగా వెలివాడల్లో నివసించాల్సిన దుస్థితి ఏర్పడింది. నేటికి దళితులు ఆత్మగౌరవంతో తలెత్తుకున్నా, ఎదురు తిరిగినా, చదువుకున్నా, ఉద్యోగాలు చేసిన కులాధిపత్యం వారిని వెలివేస్తూనే ఉంది. దీనికి అగ్రవర్ణ శూద్రకులాలైన రెడ్డి, వెలమ, కమ్మలు సైతం గొంతుకలిపి మనుస్మృతిని అమలు చేస్తూనే ఉన్నారు. ఒక ఊరిలో రెడ్డిదొరో, వెలమ దొరో ఉంటే ఇక ఆయన జారి చేసే మొదటి హుకుం తన మాటకు ఎవడైనా ఎదురు తిరిగితే ఆ కుటుంబాలను వెలివేయడమే. ఇది ఆనవాయితీగా వస్తున్నది. మెదక్ జిల్లాలో ఒక దళిత యువకుడు చదువుకుని హైదరాబాద్లో జాబ్ చేస్తున్నాడు. దీంతో ఆ ఊరి కులాధికులకు కళ్లు మండాయి. నువ్వు కొలువుకు పోతే ఊరిలో ఎవరైనా చనిపోతే డప్పు కొడతారంటూ నిలదీశారు. అందుకే జాబ్ మానేయాలన్నారు. తన తమ్ముడిని సైతం చదువు మాన్పించాలన్నారు. లేదు, నేను జాబ్ చేస్తాను మేం డప్పులు కొట్టం అన్నందుకు ఆ కుటుంబాన్ని కులబహిష్కరణ చేశారు. వారితో ఎవ్వరూ మాట్లాడొద్దు, వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందివ్వరాదు. ఒకవేళ మాట్లాడినా, సహాయం చేసినా వారు గ్రామకట్టుబాట్లను అతిక్రమించినందుకు గ్రామపంచాయితీ కమిటీకి జరిమానా కట్టాలి. ఇది కూడా ఇటీవలే జరిగింది. చదువుకుంటామన్నందుకు వెలివేతను ఆశ్రయించింది ఆ ఊరి కులస్వామ్యం. నిజానికి ఇది బ్రాహ్మణత్వం ప్రవేశపెట్టిన పద్ధతే. కాకుంటే దానిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నాయి శూద్ర కులాలు. ఇక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 2016లో ఐదుగురు దళిత విద్యార్థులను యూనివర్సిటీ పాలకమండలి వెలివేసింది. దీంతో ఆ ఐదుగురు దళిత విద్యార్థులు నిరసన దీక్షను చేపట్టారు. 'వెలివాడ' అనే పేరుతో టెంట్ వేసి తమ పోరాటాన్ని కొనసాగించారు. ఇట్లా దేశంలోనే ఒక అత్యున్నతమైన విశ్వవిద్యాలయంలో కులసర్పం బుసలు కొట్టింది. దీంతో ఎంతో టాలెంట్ కలిగిన రోహిత్ వేముల ఆ వెలివేత బాధకు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన యావత్ దేశాన్నే ఆలోచింపజేసింది. రోహిత్ చావుకు కూడా వెలివేతే కారణమైంది.

కుల అంతరాలను సృష్టించడం ద్వారా మనుషులను విభజించింది బ్రాహ్మణిజం. అది చాలనట్టు వెలివేతల ద్వారా మరింతగా ఈ దేశ బహుజనులను అణచివేసింది. ఈ వేలయేండ్ల వెలివేతల అనుభవంలో నుండే ఇవాళ యాదవులు బ్రాహ్మణులు నేర్పిన విద్యను వారి మీదికే ఎక్కుపెడుతున్నారు. మనిషిని మనిషిగా చూడకుండా వెలివేసే సంప్రదాయానికి మూలాలు కులవ్యవస్థలోనే ఉన్నాయి. కులాన్ని పట్టుకు వేలాడిన బ్రాహ్మణత్వం ఇంకా తన వికృత పోకడలను నేటికి కొనసాగిస్తూనే ఉంది. యాదవుల కులదైవమైన కృష్ణుని యొక్క కథను చెప్పడానికి యాదవులకే హక్కు లేదంటున్నది బ్రాహ్మణిజం. అందుకే వారిని ఇంత దారుణంగా అవమానించి కింది కులాల పట్ల తమ అసహనాన్ని వెళ్ళగక్కారు. గుండు గీయించి, మూత్రం పోసి తీవ్రంగా అవమానించారు. ఇది దేశానికి ఏ రకమైన సందేశాన్ని ఇస్తుందో బహుజనులు ఆలోచించాలి. ఉత్తరప్రదేశ్లో యోగి ప్రభుత్వం వచ్చాక అక్కడ దళితుల, బీసీల పరిస్థితి నిత్యం ఇంతకంటే దారుణంగానే ఉంది. హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న కమలం పార్టీ అండను చూసుకుని సనాతన ధర్మం పేరుతో ఈ రీతిగా రెచ్చిపోతున్న మూరత్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయింది.

దేశంలోని ఎస్సీఎస్టీబీసీలు తమ జీవితాలను ఇట్లా అభివృద్ధికి దూరంగా, జ్ఞానానికి దూరంగా పెట్టిన కులవ్యవస్థను గురించి, బ్రాహ్మణిజం నిజస్వరూపం గురించి ఆలోచించాలి. బహుజనుల మెదళ్లను బ్రాహ్మణిజం ఏనాడో కబ్జా చేసింది. నిజానికి ఇది ఒక్క రోజులో జరిగింది కాదు. ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలది మూలవాసీ సంస్కృతి. ప్రకృతిని ఆరాధిస్తూ శ్రమతో ముడిపడిన జీవితాలు వారివి. ఈ దేశంలోకి ఎప్పుడైతే బ్రాహ్మణిజం అడుగుపెట్టిందో నెమ్మదిగా వీరిని సాంస్కృతిక పరాయికరణకు గురి చేయడం మొదలయ్యింది. బహుజనుల ఆచార వ్యవహారాలను కాదని బ్రాహ్మణీయ ఆధ్యాత్మికతను ప్రవేశపెట్టింది. తమ వైదిక మత దేవుళ్లను మాత్రమే గొప్ప దేవుళ్లుగా చిత్రించి, బహుజనుల దేవుళ్లను తక్కువవారిగా చిత్రించింది. దీంతో ఈ కుట్రను ఆలోచించలేని బహుజనులు బ్రాహ్మణ దేవుళ్లకు, పూజారులు చెప్పే క్రతువులకు సాగిలపడడం మొదలుపెట్టారు. అట్లా క్రమంగా ఆధ్యాత్మిక బానిసత్వంలోకి బహుజనులు నెట్టివేయబడ్డారు. తమది కాని సంస్కృతి, సంప్రదాయాలను తమ ఇళ్లలోకి బహుజనులు తెచ్చుకున్నారు. అలా బ్రాహ్మణ ఆచారాలను పాటించకుంటే సమాజంలో గౌరవం దక్కదేమోననే ఆత్మన్యూనతా భావానికి దగ్గరయ్యారు. ఉదాహరణకు గౌడన్నలకు కాటమయ్య దేవుడు. మరి కాటమయ్యను పూజించడం మాని, బ్రాహ్మణులు చెప్పిన దేవుళ్ళను ఆరాధించడంలోనే ఆనందాన్ని వెతుక్కుంటారు. ఒక్క గౌడ్లే కాదు యాదవులు, పద్మశాలీలు, మున్నూరు కాపులు, ముదిరాజులు, విశ్వకర్మలు ఇట్లా సబ్బండ కులాలల్ల ఏ కులాన్ని తీసుకున్నా ఇదే తీరు. ఇక మాల, మాదిగల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఒకనాడు ఈ దేశంలో పూజారులు అవసరం లేని గ్రామదేవతల సంస్కృతి ఉండేది. ఇవాళ గ్రామదేవతలకు గిరాకీ తగ్గింది. ఆయా బహుజన కులాలు తమ కులదేవుళ్లను క్రమంగా మరిచిపోయే దుస్థితి దాపురించింది. బ్రాహ్మణుడి ఆజ్ఞలేనిదే బతుకు గడవని దశకు, అడుగు తీసి అడుగు వేయలేని దశకు ఎస్సీ,ఎస్టీ, బీసీలు చేరుకున్నారు. వీళ్లేమో బ్రాహ్మణ ఆచారాలను అంతగా తలకెత్తుకుంటే బ్రాహ్మణులేమో భాగవతం కథ చెప్పినందుకే గుండు కొట్టి, మూత్రం పోసి అవమానిస్తున్నారు.

అమానవీయ పునాదుల మీద బ్రాహ్మణిజం పురుడు పోసుకుంది. బయటికి చెప్పేది మానవత్వం, మంచితనం. వెనకాల మాత్రం ఇట్లా కిందికులాల మీద తమ వికృతచేష్టలను చేస్తూనే ఉంటారు. అయినా సరే బీసీలు, ఎస్సీలు మాత్రం వారి కరుణ కటాక్షాల కోసం నిత్యం అందులోనే మునిగి తేలుతుంటారు. ఉదయం నిద్ర లేచినప్పటి నుండి రాత్రి నిద్రపోయే దాకా ప్రతీ క్షణం బ్రాహ్మణిజం గుప్పిట్లోనే బందీలుగా బతుకుతుంటారు. "పొద్దున్నే లేచినప్పుడు ఎవరి ముఖం చూశామో ఈ కీడు జరిగింది" అనుకోని బహుజనుల ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదు. ఇక పిల్లి ఎదురైతేనో, తుమ్మితేనో ఆకాశం విరిగి నేల మీద పడినట్టుగా భావిస్తారు. చేస్తున్న పనిలో ఏదైనా నష్టం వాటిల్లితే ఏ ఘడియలో మొదలుపెట్టామో అని దిగులు పడతారు. మన రాతే ఇంతే, మన అదృష్టం బాగలేదు అనే కర్మసిద్ధాంతాన్ని నిత్యం వల్లెవేస్తుంటారు. ఇవన్నీ బ్రాహ్మణిజమే బహుజనుల మెదళ్లలో నూరిపోసింది. ఆ విషయం బహుజనులకు అర్థం కాలేదు. దీనికి తోడు బ్రాహ్మణిజాన్ని హిందూమతం పేరుతో రాజ్యం అధికారికంగానే అమలు చేస్తున్నది. ఈ విషకౌగిలి నుండి బయటపడి బహుజనులు తమ బతుకులు బాగు చేసుకోవాలి. అందుకు తొలిమెట్టు వేసిన ఉత్తరప్రదేశ్ యాదవ సోదరుల మార్గాన్ని అనుసరించాలి.

## రైతుల వద్ద అధిక కమిషన్ వసూలు చేస్తే చర్యలు తప్పవు.

**రైతు సంక్షేమమే మాకు ముఖ్యం చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ లో శనివారం ఉదయం నిర్వహించిన కమిషన్ ఏజెంట్స్ సమావేశంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి మార్కెటింగ్ డిపార్ట్మెంట్ నుండి ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పి.ప్రసాద్ రావు గ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతరుల లైసెన్స్ పేరుతో నడుస్తున్న బినామీ ఏజెంట్లపై చర్యలు, కమిషన్ ఏజంట్లు తీసుకోవాల్సిన బాధ్యతలపై చర్చించడం జరిగింది. మార్కెట్ బయట రైతుల ముసుగులో నడుస్తున్న దళారి వ్యవస్థ పై కూడ చర్యలు చేపట్టాలని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర చారి, సభ్యులు మచ్చేందర్ రెడ్డి, లక్ష్మి, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, ఇబ్రహీం, జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, నవరాజ్, రఘుపతి రెడ్డి తో పాటు మార్కెట్ కార్యదర్శి ఎండి వహీద్, రాఘవేంద్ర, కమిషన్ ఏజెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశంలో విద్యరంగంలో అసమానతలు పోవాలి



అక్షర విజేత నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఎర్ర దిలీప్ కుమార్ అధ్యక్షతన శనివారం రోజున జరిగిన డి.ఎస్.ఎఫ్.ఐ ( డెమొక్రటిక్, స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర నాయకులు బుర్ర వీరభద్రం

హాజరై మాట్లాడుతూ భారతదేశంలో విద్యారంగ సమస్యల పరిష్కారమే డి ఎస్ ఎఫ్ ఐ ప్రధాని లక్ష్యమని దేశంలో విద్యా వ్యాపారంగా మారిందని ఇదే ఒరవడి కొనసాగినట్లయితే భవిష్యత్తులో విద్య అందని ద్రాక్షగానే మిగిలిపోయే అవకాశం ఉందని మధ్యతరగతి, పేదవారి పిల్లలు చదువుకునే అవకాశం లేకుండా బీదవారుగా మిగిలిపోయే ప్రమాదం పొంచి ఉందని, దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేస్తున్నాయే తప్ప, విద్యను కాపాడకుండా బడా కార్పొరేట్ సంస్థలకుకోమ్ముకాస్తూ మధ్యతరగతి దిగువ తరగతి వారికి విద్యను దూరం చేస్తూ వారిని గాఢాంధకారంలోకి నెట్టి వేస్తున్నాయి తప్ప, కార్పొరేట్ కబంధహస్తాల నుంచి కాపాడలేకపోతున్నాయని ఆరోపించారు, ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి విద్యావ్యవస్థను కాపాడాలని



సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి మార్గం సుగమనం చేయాలని అన్నారు, రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల యొక్క ఎనిమిది వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్లో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నర్సింహులపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు హాస్టల్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేలోత్ సాయికుమార్, శాంతి కుమార్, సూర్య ప్రకాష్, ఎర్రనిఖిల్ కుమార్, ప్రశాంత్, మంద సాయి, సుంకరి విష్ణు, జెట్టి వంశీ, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి

**స్థానిక సంస్థలలో ప్రాతినిత్యం కల్పించాలి.**
**ఇబ్రహీంపట్నం మండలం తహసీల్దారుకి**
**ఎన్పీఆర్డి విడుదలపత్రం అందజేత**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు ఇబ్రహీంపట్నం మండలం అధికారికి వికలాంగుల సమస్యల పరిష్కారానికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు జీవిస్తున్నారు. వీరిలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వికలాంగుల కార్పొరేషన్ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి, స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అలాంటి చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చట్టం చేసి వికలాంగుల రాజకీయ హక్కులను పరిరక్షించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డి నేతలు ఇబ్రహీంపట్నం మహిళ విభాగం తాళ్ల నిర్మల, మున్సిపాలిటీ నాయకులు చిగురిత తిరుమల్ రెడ్డి, మంగళ్ పల్లి సుభాష్, నారని సతీష్ గౌడ్, అస్లమ్ బాలమణి, దస్తాగిరి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో చదువుతోపాటు ఆటలు ముఖ్యమే



అక్షర విజేత, మోర్తాడ్ :

పాఠశాలల్లో చదువుతోపాటు ఆటలు ఎంతో ముఖ్యమని కమ్మర్ పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి అన్నారు. చదువు మాత్రమే ముఖ్యం కాదని, చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడితే క్రీడాకారుడికి సమాజంలో గుర్తింపు, గౌరవం పెరుగుతుందన్నారు.శనివారం మండల కేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఉప్లూర్ గ్రామానికి చెందిన యెనుగందుల సౌమిత్ జాతీయ స్థాయి అండర్-19 ఫిఫ్టీ బాల్ క్రికెట్ కు ఎంపికైన నేపథ్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభ లో కమ్మర్ పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. జాతీయ స్థాయి అండర్-19, ఫిఫ్టీ బాల్ క్రికెట్ కు ఎంపికైన సౌమిత్ ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. సౌమిత్ గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి క్రీడాకారుడుగా ఎంపికవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. క్రీడల్లో రాణించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. చదువుతోపాటు ఆటలు ఉంటే శారీరకంగా దృఢంగా ఉండడంతోపాటు మానసికంగా బలంగా ఉంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో ఎందరో ఎలాంటి కారణాలు లేకుండానే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మానసికంగా బలంగా లేకపోవడమే ఇందుకు కారణమన్నారు. దీనికి సెల్ ఫోన్ వాడకం అధికం అవ్వడం కూడా ఒక కారణం అన్నారు. ప్రస్తుత పిల్లలు గేమ్స్ ను గ్రౌండ్ లో ఆడే ఆటలు కాకుండా ఫోన్లలో ఆడుతున్నారన్నారు. గ్రౌండ్లో ఆడాల్సిన ఆటలు ఫోన్లో ఆడడం వల్ల రెండు మూడు తరగతుల పిల్లలకే సోడాబుడ్డి కళ్ళద్దాలు వస్తున్నాయన్నారు. మా జనరేషన్ వాళ్ళం ఏదో వచ్చిన ఎదుర్కొంటున్నామని, అందుకు ప్రతిరోజు ఆటలు ఆడడమే ముఖ్య కారణమని గుర్తు చేశారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆటను ఎంపిక చేసుకోవాలని ఎస్ఐ సూచించారు. ఎంచుకున్న ఆటను ఎప్పుడు ఆడుతూ ఉండాలని, అప్పుడే మానసికంగా బలంగా తయారవుతారు అన్నారు. ప్రస్తుత పిల్లలు గేమ్స్ గురించి అడిగితే ఫోన్లో గేమ్స్ అనుకుంటున్నారని, అంతలా సెల్ ఫోన్లకు అడిక్ట్ అయ్యారని విచారం వ్యక్తం చేశారు. చదువుతోపాటు ఏదో ఒక క్రీడను ఎంచుకుంటే ఫిజికల్ గా ఫిట్, మెంటల్ గా స్ట్రాంగ్ గా ఉంటామన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల మనకు గుర్తింపు, గౌరవం రావడంతో పాటు యూనిటీ పెరుగుతుందన్నారు. క్రీడల్లో కులం, మతం ఉండదని, కుల మతాలకు అతీతంగా క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఎన్నుకుంటారన్నారు. క్రీడల వల్ల ఎక్కడెక్కడి నుండో వచ్చే వారితో పరిచయాలు పెరుగుతాయి అన్నారు. క్రీడల వల్ల లీడర్షిప్ క్వాలిటీస్ పెరుగుతాయని, నడవడిక మారిపోతుందన్నారు. భవిష్యత్తులో ఉద్యోగం చేస్తే నిర్ణయాలు తీసుకునే తీరులో, నాయకత్వ లక్షణంలో క్రీడాకారులకు ఇతరులకు చాలా తేడా ఉంటుందన్నారు. క్రీడాకారుల నాయకత్వ లక్షణం చాలా బాగుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడాల్సిన అవసరం లేదని, ఏదో ఒక క్రీడను ఎన్నుకొని ఎవరికి వారు బలంగా ఉండాలన్నారు. చదువుతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలని పాఠశాల యాజమాన్యానికి ఎస్ఐ అనిల్ రెడ్డి సూచించారు. జాతీయ స్థాయి అండర్-19 ఫిఫ్టీ బాల్ క్రికెట్ కు ఎంపికైన సౌమిత్ భవిష్యత్తులో ఇండియా టీం తరపున ఆడేలాని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. సౌమిత్ ఆటోగ్రాఫ్ కోసం మనమంతా ఎదురుచూసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సౌమిత్ జాతీయస్థాయి వరకు ఎదిగేందుకు తోడ్పాటు అందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు సంజీవ్ ను ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్-పరమేశ్వర్ రెడ్డి

**- వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు బాబూజి..**
**-హబ్సిగూడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ..**





అక్షర విజేత,ఉప్పల్ హబ్సిగూడ:

మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం పరిధిలోని హబ్సిగూడలో దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. హబ్సిగూడ చౌరాస్తా లో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ బాబూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. అంతటి మహనీయుని విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. అనంతరం జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసిఘననివాళులుఅర్పించారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్అధ్యక్షులు గన్నారంవిజయ్కుమార్ ,ఉప్పల్యూత్ కాంగ్రెస్అధ్యక్షులుఆకారపుఅరుణ్,మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ,అంబేద్కర్ సంఘం నాయకులు చింతల బాబు , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు హెచ్ ఆర్ .మోహన్ ,డివిజన్ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా) ,హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న ,ధర్మారాజు , రాజు ,సాయి కిరణ్, విశాల్, ఎండి.జవీధ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో 25 ఉచిత విద్యను అందించాలి



అక్షర విజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం వద్ద ప్రైవేటు పాఠశాలల్లో విద్య హక్కు చట్టం ప్రకారం బడుగు, బలహీన వర్గాల పేద పిల్లలకు 25% ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన ఆర్టికల్ 12 (1) సి విద్య హక్కు చట్టం ప్రకారం 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు గల పేద పిల్లలకు ఉచిత విద్య అందించాలని రాశారు. కేంద్ర ప్రభుత్వం 2009 నుండి అమలులోకి తేవడం జరిగింది.ఈ విద్య హక్కు చట్టాన్ని ప్రతి ప్రైవేటు పాఠశాల బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘంవ్యవస్థాపకులు కట్ల శంకరయ్య, దూడపాక దుర్గయ్య, అంబేద్కర్ వాదులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, దూడపాక శ్రీనివాస్ మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి సైదుల్, గడ్డం సదయ్య, చిలువేరు దయాకర్, ఊరడి మురళి,రత్నం రామకృష్ణ ,శనిగరపు ఆనందం, ఎండి లాలు పాల్గొన్నారు.

# క్రిమిలేయర్ ఇబ్బందులను తొలగించండి

**జిల్లా కలెక్టర్ కు బీసీటీయూ వినతి**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

విద్యార్థులు ఉన్నత చదువుల విషయంలో బీసీలకు జారీ చేసే నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ల జారీల విషయంలో జరుగుతున్న ఇబ్బందులను తొలగించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్ క్రిష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో తహసీల్దార్ల ద్వారా జారీ అవుతున్న బీసీ నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్ల విషయంలో 8 లక్షల గరిష్ట ఆధాయ పరిమితి, భార్యభర్తల్లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక వేతనం పొందుతున్నప్పుడు నాన్ క్రిమిలేయర్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో తహసీల్దార్లు జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తహసీల్దార్లకు క్రిమిలేయర్ సర్టిఫికెట్ల జారీ విషయంలో అవగాహన కల్పించడంతో పాటు వెంటవెంటనే సర్టిఫికెట్ల జారీకి ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవపురం గోపాలక్రిష్ణ తదితరులున్నారు.

# సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పీఏసిఎస్ చైర్మన్ సిద్ధి సంజీవరెడ్డి**



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

ప్రాథమీక వ్యవసాయ సహకార సంఘం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీఏసిఎస్ ఛైర్మెన్ సిద్ధి సంజీవరెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ సహాకార దినోత్సవం సందర్భంగా పిఏసిఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన అనంతరం సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. రైతులకు ఎరువులు, తక్కువ వడ్డీకే వ్యవసాయ, ఎల్ టి లోన్లు, ఇతర వాణిజ్య రుణాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ రవీందర్. డైరెక్టర్ శశింధర్రెడ్డి, సిబ్బంది సాయిరెడ్డి తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రలోని రైతు వేదికలో శనివారం మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు 7 లక్షల 18 వేల రూ విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మేడిపెల్లి సత్యం ఆదేశానుసారం పంపిణీ చేసినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,వెల్మ లక్ష్మారెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి,మల్లయ్య, ఎండి ఇమామ్,బుచ్చిరెడ్డి,గుర్రం వెంకన్న,ఇట్టిరెడ్డి అంజిరెడ్డి,నక్కా అనిల్,బివి రమణ,బండి రవి, కర్ణాకర్,శంకర్,విజయ్,కోరే రెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంపాములపర్తి గ్రామంలోతాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులు గాచుబాయి మహేష్ గౌడ్ లతో కలసి శనివారం రోజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్,లక్ష్మణ్,దేగల స్వామి,సత్తయ్య గౌడ్,నగేష్,వినోద్, కార్యదర్శి,ఇందిరమ్మ ఇళ్ళు కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నగరంలోని మాలపల్లి ముజాయిత్ నగర్ కు చెందిన అభిబా కౌసర్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతు మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ధన్ పాల్ ను ఆర్థిక సహాయం కోసం విన్నవించగా సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన 4 లక్షల విలువ గల చెక్కును శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తన మొదటి కర్తవ్యం అని ఏ ఒక్కరినీ ఆరోగ్య సమస్యలతో బాధపడనివ్వకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పౌరునికి చేరవేయడమే తన లక్ష్యం అని తెలియజేసారు. పేద, మధ్యతరగతి ప్రజలు మెరుగైన చికిత్సలకు ఆర్థిక భారం కాకుండా సీఎం సహాయ నిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న అత్యవసర పరిస్థితుల్లో తమని సంప్రదించవచ్చని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట: మండలంలోని వివిధ పాఠశాలల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(%టూఖూ%) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జరి రవి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని, నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న %ణూ%లను %ూ=జ%ని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, సమగ్ర శిక్ష అభియాం ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉద్యోగులకు 010 కింద వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల ప్రధాన కార్యదర్శి కాన్షీరాం జాదవ్ పెద్ద శంకరంపేట మండల ఇంచార్జ్ బాధ్యులు సత్య కుమార్ , తపస్ బాధ్యులు లక్ష్మణ్, బేతయ్య, ప్రవీణ్ కుమార్, ఉదయ్, పర్స ప్రవీణ్, గోపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బడే సాహెబ్

**అక్షర విజేత ఖమ్మం:-**




తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ఎన్నికైనారు. ఖమ్మం లో దూదేకుల సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుత ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఉన్న షేక్ బడే సాహెబ్ ను కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.దూదేకుల సంఘం బలోపేతంలో దివంగత మహానేత ఫకీర్ సాహెబ్ సేవలు గాలిబ్ సాహెబ్ సేవలు మరువలేనివని వారి ఆశయ సాధనకు అనుగుణంగా బడే సాహెబ్ పనిచేయాలని సభాధ్యక్షులుగా వ్యవహరించిన షేక్ సలీం కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూదేకుల సంఘ ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా (గోపాలపురం) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ (కైకొండాయిగూడెం) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉద్దండు సయ్యద్ జిల్లా నాయకులు అన్వర్ పాషా షేక్ సుల్తాన్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో దూదేకుల కులస్తులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హైదరాబాద్ మరియు ఖమ్మం లో దూదేకుల సంఘం భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం పురోగతిపై సమీక్ష**
**సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై దిశా నిర్దేశం**
**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, నివేశన స్థలాల క్రమబద్దీకరణ అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెంచాలని, లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా ఆర్థిక తోడ్పాటు కోసం అవసరమైన రుణాలు మంజూరు చేయిస్తూ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గత రెండు వారాలతో పోలిస్తే ఇళ్ళ నిర్మాణాలలో ప్రగతి కనిపిస్తున్నప్పటికీ, మరింత పురోగతి సాధించేలా అకింత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్ళ మంజూరీ పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీలో, ప్రతి నివాస ప్రాంతంలో ముందస్తుగానే నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, అందుబాటులో ఉన్న అన్ని ఫాగింగ్ యంత్రాలు వినియోగించేలా చూడాలన్నారు. అవసరమైన వాటికి తక్షణమే మరమ్మతులు జరిపించాలని, పిచికారీ మందులు పంచాయతీలలో సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంచి నీటి వనరులలో గంబుషియా చేప పిల్లలను వదలాలని, మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను సమకూర్చుకోవాలని అన్నారు. ఎక్కడైనా మలేరియ, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదైతే, సత్వరమే స్పందించి పరిసర ఇళ్ళలో ఫాగింగ్, పిచికారి చేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీచోట ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పక్కగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకుని, అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. ఈ ఏడాది 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, పూర్తి స్థాయిలో మొక్కలు నాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. గత సంవత్సరం నాటిన మొక్కలను విధిగా పరిశీలిస్తూ, వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ చర్యలను పక్కగా చేపడుతూ, గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేలా, ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు, తద్వారా ఎక్కువ వేతనం లభించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వన మహోత్సవం విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను, విద్యార్థులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, పండుగ వాతావరణంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కాగా, ప్లాట్ల క్రమబద్దీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి ప్రొసీడింగ్ లు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

**ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి**
**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నారు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై, అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమాలలో కూడా వాటాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడుతుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్స్ట్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు. అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



